613) గుండక్రియ

ప॥ అంతయు నతనిమహామహిమే ఆత- | డెంత సేసినా నెట్టయిన నవును ॥

చ॥ రావలెనన్నవి రాక మానవు | పోవలె నన్నవి పోకుండవు |
ఆవలనీవల నలమటలేటికి | దైవమొక్కడే తగిలినగుఱుతు ॥

చ॥ కాయపుగుణములు కలిగిననే భువి- | నీయెడ జీవుడు యిటు గలడే |
ఆఉయమిందు గాదవునన నెవ్వరు | కాయజగురు డొక్కడే ప్రేరకుడు ॥

చ॥ అంతరంగమే యాత్మజ్ఞానము | వింతగు వెలుపల వెడమాయ |
చింతించి రక్షించ శ్రీవేంకటేశుడు | మంతుకెక్కె నిక మతకములేల ॥